RNI NO. TELTEL/2022/83470

●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో..

మహిళా బిల్లును ఆమోదించి

## తీరుతాం



2లో..

## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :222 | బుధవారం 29 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



అలాంటి పోలీస్ అధికారులను వదలం

మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక

సిసి కెమరాలను సైతం

# హ్యాక్ చేస్తున్నారు

సంగారెడ్డి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.



చర్లపల్లి స్టేషన్ వద్ద భూమి

# కేటాయించండి

సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్: ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సౌకర్యాల కోసం అవసరమైన భూ కేటాయింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ దగ్గర రోడ్లు, పార్కింగ్ కోసం భూమి, సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు విస్తరణ గురించి లేఖలో ప్రస్తావించారు. చర్లపల్లి స్టేషన్ దగ్గర రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వాటిని విస్తరించాలని కోరారు. పార్కింగ్ కోసం స్టేషన్ దగ్గర అదనంగా 5 ఎకరాల భూమి కావాలన్నారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా రోడ్లు ఇరుకుగా ఉన్నాయని.. విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం స్వయంగా వీటిపై దృష్టి సారించాలని కోరారు.



ఫ్యూచర్ కోసమే...

# సిటీ నిర్మాణం

- ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సిఎం రేవంత్ శంకుస్థాపన

60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు.




హైదరాబాద్: ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ

మిగతా 2లో



2లో..

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



2లో..

నేడు బెంగాల్లో రెండోదశ

## పోలింగ్

భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

ఎన్ఐఎను అప్రమత్తం చేసిన ఇసి



2లో..

శబరిమలలో మహిళల ప్రవేశంపై

# విచారణ

రాజ్యాంగపరమైన ప్రశ్నలపైనే మాదృష్టి


ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదు

సుపరీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

'మతపరమైన విశ్వాసాలను పరీక్షించేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు.

# తెలంగాణ డిజిపిగా సివి ఆనంద్


ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం



హైదరాబాద్: తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన డీజీపీగా ప్రమోషన్ పొందనున్నారు. ఈ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ కె. శివధర్ రెడ్డి ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఏప్రిల్ నెలాఖరులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యమైంది. అందుకు రాష్ట్రంలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఆ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

ఇలాగైతే విమానాలను

# నడపలేం



విమాన ఇంధన ధరలను అదుపు చేయండి

వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి

కేంద్ర విమానయాన శాఖకు ఎఫ్ఐఏ లేఖ

న్యూఢిల్లీ: విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్ఐఏ సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరపున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫ్ఐఏ ప్రకారం.. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ ) భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది.



2లో..

వామ్మో.. అప్పుడే భానుడి

# భగభగలు!

- తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత
- ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

# ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం



కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లు హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే

కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు

తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు.

మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై విచారణ

న్యూఢిల్లీ: శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశం, ఇతర మతపరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగుతున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలకమైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తిగత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది. నిర్దిష్టమైన ఆలయ సంప్రదాయాల కంటే, మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిధినే తాము సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వాదనల సమయంలో ఒక మహిళా న్యాయవాది అస్సాంలోని కామాఖ్య ఆలయ ఉదాహరణను కోర్టు ముందు ఉంచారు. అక్కడ మహిళల రుతుస్రావాన్ని ఒక వేడుకగా జరుపుకొంటారని ఆమె వివరించారు. అదే సమయంలో, అక్కడ జరిగే జంతు బలులను ఆపాలని ఒక పిటిషనర్ కోరగా.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ ప్రస్తావనను తోసిపుచ్చింది. సీనియర్ అడ్వకేట్ శ్రీధర్ పోతరాజు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'మతపరమైన విశ్వాసాలను పరీక్షించేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్-21 (జీవించే హక్కు)లో అంతర్భాగమని శ్రీధర్ పోతరాజు వాదించారు. మతపరమైన ఆచారాల్లో న్యాయస్థానాల జోక్యానికి ఖచ్చితమైన పరిమితులు ఉండాలని న్యాయవాదులు కోరారు. వ్యక్తిగత విశ్వాసాలకు, రాజ్యాంగ నైతికతకు మధ్య ఉన్న సమతుల్యతపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.

# వామ్మో.. అప్పుడే భానుడి భగభగలు!




హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నా సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండల తీవ్రత కారణంగా తెలంగాణలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. వడదెబ్బతో ముగ్గురు మృతి చెందగా, పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇకపోతే దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్థభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది. గత ఏడాది అత్యధికంగా విద్యుత్తు వినియోగం జూన్‌లో రికార్డు అయ్యింది. 2025 జూన్‌లో ఓ రోజు గరిష్టంగా సుమారు 242.77 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. 2024లో గరిష్టంగా 250గిగావాట్ల విద్యుత్తును మే నెలలో వాడారు. ఇక 2023లో సెప్టెంబర్‌లో సుమారు 243.27 గిగావాట్ల విద్యుత్తును ద

వినియోగించారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నట్లు ఐఎండీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

# నేడు బెంగాల్లో రెండోదశ పోలింగ్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో బుధవారం జరగనున్న రెండో దశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది.

రాష్ట్రంలో మొత్తం 294 శాసనసభ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయ్యింది. మిగిలిన 142 స్థానాల్లో బుధవారం రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ 142 స్థానాల్లో గత ఎన్నికల్లో టీఎంసీనే 123 చోట్ల విజయం సాధించగా.. భాజపా 18, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ఒకచోట గెలిచాయి. అయితే, పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటుబాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనల నేపథ్యంలో ఈసీ అప్రమత్తమైంది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎకు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఓ ఇంట్లో అనేక నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ, ముమ్మర దర్యాప్తు చేపట్టింది.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.




# పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

న్యూఢిల్లీ: నేడు బెంగాల్ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారంటూ వస్తున్న పుకరా÷-లను కేంద్రం తోసిపుచ్చింది. అయితే అలాంటిదేమీ లేదని వినియోగదారులకు హామీ ఇచ్చింది. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి ధరలు, పంప్ ధరల మధ్య వ్యత్యాసం పెరగింది. దీంతో ఇంధనం రిటైలర్లు ప్రతిరోజూ రూ.2,400 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారంతో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అనివార్యమని బలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ, పెట్రోలో, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో 'ప్యానిక్ బైయింగ్' జరుగుతున్నట్టు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితి గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని, రిటైల్ ఔట్‌లెట్స్‌ను మానిటర్ చేస్తున్నామని, అవసరమైన సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టాక్ అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఎలాంటి డ్రైఔట్‌లు లేవని చెప్పారు. 'తగినన్ని ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలు మావద్ద ఉన్నయి. ధరలు కూడా నిలకడగా ఉన్నాయి. రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు' అని వివరించారు. వదంతులు నమ్మవద్దని కోరారు.

# మహిళా బిల్లును ఆమోదించి తీరుతాం



వారణాసి: పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్, ఎస్పీ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాల వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీలు, పార్లమెంట్‌లకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని..అందువల్లే 40 ఏళు ్లగా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని అన్నారు. తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు. వారణాసిలో నిర్వహించిన సభలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహా యజ్ఞం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని..అందుకు మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని..ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని అన్నారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు.

# గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్

విశాఖపట్నం: గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం.

# పొంచి ఉన్న ప్రమాదం..రోడ్డుకు దగ్గరగా బావి తొవ్వారు..!

తుంగతుర్తి, ఏప్రిల్ 28, మన సాక్షి:



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని నూతనకల్ మండల పరిధిలోని తాళ్ల సింగారం నుండి గట్టిగల్లుకు వెళ్లే రోడ్డు పక్కనే పెద్ద భావితో వడంతో మెయిన్ బీటీ రోడ్డు పక్కనే ఉండడం ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని పలు గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కావున తక్షణమే మండల అధికారులు స్పందించి ఈ బావి చుట్టూ మెయిన్ రోడ్డుకు దూరంగా ఉండేటట్టు చేసి రోడ్డు పక్కకు పెద్దగా పొడుగుగా మోరిని కట్టివాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల కలెక్టర్ ఆఫీస్ ముందు తాసిల్దార్ కార్యాలయం ముందు పలు గ్రామాల రైతులు ద్విచక్ర వాహనదారులు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థికి మంత్రి ఆర్థిక సహాయం

మిర్యాలగూడ, ఏప్రిల్ 28, మన సాక్షి:



పట్టణంలోని 6వ వార్డుకు చెందిన యాదగిరి జ్యోతి దంపతుల కూతురు ధరణి ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించినందుకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్, తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం, డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,6వ వార్డు కౌన్సిలర్ అడోత్ అశోక్ సన్మానం చేసి తక్షణ సాయంగా మంత్రి కోమటిరెడ్డి రూ:50 వేల రూపాయలను అందజేశారు. భవిష్యత్తులో ఉన్నత విద్య కోసం పూర్తి ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అంబటి వెంకట కృష్ణ, నాగు నాయక్,కొట్ట ఆంజనేయులు, కోల శీను, పల్లె భాస్కర్,బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చౌక్కాండ్లపల్లె స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**రామసముద్రం, ఏప్రిల్ 28,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా ఎంపిడివో లతీఫ్ ఖాన్ మంగళవారం చౌక్కాండ్లపల్లె స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రిజస్టర్ లను పరిశీలించారు, గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పంచాయతీ అధికారులతో కలిసిపురాడ్లపల్లె నుండి బసన పల్లె వరకు జరిగే జలదార జలహారతి పనులను పరిశీలించారు. చౌక్కండ్లపల్లె చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు,గ్రీన్ అంబాసిడర్, పంచాయతీ అభివృద్ధి అధికారి, సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లతీఫ్ ఖాన్ చౌక్కాండ్ల పల్లె గ్రామ కార్యదర్శి భానుమూర్తి స్వర్ణగ్రామపంచాయతీ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..!

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 28, మన సాక్షి :**



నారాయణ పేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పరిశీలించారు. కేంద్రానికి ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని, తేమ శాతం సరిగ్గా ఉంటుందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని ఆమె చెక్ చేశారు. సోమవారం సాయంత్రం కురిసిన తేలిక పాటి వర్షానికి కేంద్రంలోని ధ్యానం ఏమైనా తడిసిందా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు,టార్ఫాలిన్లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకో వాలని ఆమె సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలింప చేయాలన్నారు. ఒకరిద్దరు రైతులతో మాట్లాడి కేంద్రాని కి ఎప్పుడు వచ్చారు ? ఎన్ని బస్తాల ధ్యానం తీసుకువ చ్చారని వాకబు చేశారు. కేంద్రంలో కొనుగోలు చేసిన సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు , కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఆయా మిల్లులకు తరలించే ప్రక్రియ గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం లో డీసీవో ఎన్. ప్రసాద్ రావు, అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి సైదులు, స్థానిక సింగిల్ విండో కార్యాలయ సీ.వో. పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొల్చారం, ఏప్రిల్ 28,మన సాక్షి:**



కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెలం నర్సింలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, వార్డ్ మెంబెర్ మానేపల్లి సావిత్రి,కదూరి సుశీల, సదాల నర్సింలు, రామాంజం, పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణ, సీఈఓ పార్టిగారి కృష్ణ, కదూరి కుమార్, తిమ్మాకాపల్లి ప్రభాకర్, తిమ్మాకాపల్లి సుధాకర్, శంకర్ గౌడ్, శ్రీకాంత్ గోడి,సురేష్, రెడ్డి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీడియా రంగంలో మధుసూదన్ సేవలు చిరస్మరణీయం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28, మన సాక్షి:**



మీడియా రంగంలో మారబోయిన మధుసూదన్ నిర్వర్తించిన సేవలు చిరస్మరణీయమైనవని, ఆయన ఆకస్మిక మృతి తీరని లోటు అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, ఆయన తనయుడు నల్లమోతు సిద్దార్థ పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం సీపీఆర్వో గా పని చేస్తున్న మధుసూదన్ హైదారాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు.మంగళవారం మధుసూదన్ భౌతిక కాయాన్ని నల్లమోతు భాస్కర్,నల్లమోతు సిద్దార్థ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారి వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జునా చారి, మాజిద్, శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, మధుసూదన్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో మహిళకు జీవిత ఖైదీ శిక్ష..!

**సూర్యాపేట,ఏప్రిల్ 28,మన సాక్షి:**

ఆస్తి కోసం అత్తను హత్య చేసినట్లు నేరం నిరూపణ కావడంతో జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిన సూర్యాపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.2020 సంవత్సరం ఆగస్ట్ నెల 29 తేదీన ఆత్మకూరు మండలం రామోజీ తండాకు చెందిన గుగులోతు మీరి అనే 75 సంవత్సరాల వృద్ధురాలిని నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఆమె కోడలు గుగులోతు కీరి 55 మహిళ ఇనుప రద్దీతో తలపై కొట్టి హత్యచేసినది. దీని పై వృద్ధురాలి కూతురు బానోతు ముత్యాలి పిర్యాదు మేరకు ఆత్మకూరు ఎస్ మండల పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. గుగులోతు కీర్తి ఘటనకు పాల్పడిన అని ప్రధాన నిందితురాలిగా చేర్చి అప్పట్టి కేసు దర్యాప్తు అధికారి సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ నిందితురాలు అస్తి కోసం, వృద్ధురాలిని పోషించడం ఇష్టంలేక హత్య చేసినట్లు నేర అభియోగం పత్రాలు కోర్టుకు దాఖలు చేసినారు. ఈ కేసు నందు సాక్షాదారాలను, బాధితులను విచారించిన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిందితురాలు నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి జీవిత ఖైదీ జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. 2,500 రూపాయలు చెల్లించని యెడల అదనంగా మరో నెల రోజుల పాటు జైలు శిక్ష ఉంటుంది అని తీర్పును వెలువరించినారు.ఈ యొక్క కేసు నందు ప్రాసిక్యూషన్ తరపున పి.పి లింగయ్య కేసును వాదించినారు. అందుకు పిసి శివరామ్ సిడిఓ కోర్టు డ్యూటీ లైజన్ అధికారి శ్రీకాంత్ సహకరించినారు.

# విద్యతోనే అన్ని సాధించవచ్చు

## చెడు అలవాట్లకు,మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట,ఏప్రిల్ 28,మన సాక్షి:**



చెడును ఆదిలోనే అంతమొదించాలని, తాత్కాక అనందాన్ని సుఖాన్ని ఇచ్చేది కష్టాలను తెచ్చి పెడుతుందని చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు అని ఎస్పి కే నరసింహ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత, డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నారాయణ జూనియర్ కళాశాలలో పట్టణ పోలీసులు, షీ టీం బృందం, మానవ అక్రమ రవాణా నిరోధక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అంశాలు, మహిళల, విద్యార్థుల భద్రత, డ్రగ్స్ దుష్ప్రభావం, మంచి ప్రవర్తన, చెడు ప్రవర్తన, పట్టుదల, ఉన్నత లక్ష్యాలు, శ్రమ, కష్టం అంశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు శాఖ ప్రజల భద్రత, రక్షణ, శాంతి భద్రతల రక్షణలో అనుక్షణం కృషి చేస్తుందని అన్నారు. చదువుకునే వయస్సులో చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి చదువుకుంటే జీవితంలో మంచి విజయాన్ని సాధిస్తారు అన్నారు. స్వల్ప కాలిక అందనం కోసం వెళితే భవిష్యత్తులో సమస్యలు వస్తాయి అన్నారు. సోషల్ మీడియా ప్రభావానికి గురై చదువులను, లక్ష్యాలను అశ్రద్ధ చేయవద్దు అన్నారు. సోషల్ మీడియా ద్వారా మంచిని నేర్చుకోవాలని,చెడు సావాసాలు, స్నేహాలకు గురికావద్దు మైనర్ లు వాహనాలు నడపకూడదు అని కోరారు. కష్టపడే వయస్సులో సమయం వృదా చేసుకోవద్దని విద్యతోనే అన్ని సాధించవచ్చు అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , డ్రగ్స్ కు బానిసలైతే భవిష్యత్తు అంధకారం అవుతుంది అని బాలికలు స్వీయ రక్షణ కలిగి ఉండాలి అన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలను వేధింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై పోక్సో చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్ఐ లు, షీ టీం బృందం, మానవ అక్రమ రవాణా నిరోధక బృందం, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# కసాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## చేనేత పై అవగాహన సదస్సు

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 28, మన సాక్షి :**



ఉపాధి హామీని అందించే సాంకేతిక విద్యను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు, మహబూబ్ నగర్,నారాయణపేట కార్యాలయ అధికారులు పిలుపునిచ్చారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన అభివృద్ధి అధికారి బి. రాజేష్ బాబు, సహాయ అభివృద్ధి అధికారి ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సంప్రదాయ కోర్సులకు మాత్రమే పరిమితం కాకుండా 100శాతం ఉపాధి అవకాశాలు కలిగిన సాంకేతిక వృత్తి విద్యా కోర్సు లపై దృష్టి సారించాలని సూచించారు. 2026--27 విద్యాసంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సు ప్రత్యేకతలు,ప్రభుత్వ ప్రోత్సాహకాలను వివరించారు. విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గించే విధంగా ప్రభుత్వం ప్రతి నెల రూ.2,500 స్టైఫండ్ అందిస్తోందని, చేనేత కుటుం బాలకు చెందిన విద్యార్థులకు అదనంగా నెలకు రూ.5,000 స్టైఫండ్ కల్పిస్తోందని తెలిపారు. ఏడాదికి కేవలం రూ.4,250 నామమాత్రపు ఫీజుతో నాణ్యమైన సాంకేతి క విద్యను అభ్యసించే ఈ సువర్ణావకాశాన్ని వినియోగిం చుకోవాలని కోరారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రముఖ వస్త్ర పరిశ్రమల్లో డిజైనర్లు, మేనేజర్లు వంటి పదవుల్లో స్థిరపడే అవకాశా లు ఉన్నాయని పేర్కొన్నారు.డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత అని, మొత్తం 60 సీట్లు మెరిట్ ఆధారంగా భర్తీ చేయబడ తాయని తెలిపారు. దరఖా స్తుల చివరి తేదీ ఏప్రిల్ చివరి వారమని, హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న దరఖాస్తు కేంద్రంలో అప్లికేషన్లు సమర్పించవ చ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు ఆంజనేయులు , బత్తుల సతీష్ , సోడమ్ నరసింహులు పాల్గొన్నారు. అలాగే ఐఐహెచ్‌టి సిబ్బంది ఎం. శివమణి, బి. స్వప్న పలు పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.

## శ్రీ నృసింహ జయంతి వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 28, మన సాక్షి:**



శ్రీనృసింహ జయంతి వేడుకలు మల్కాజిగిరి మహేంద్ర హిల్స్ లోని దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని స్వయంభు శ్రీ జయగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం లో శ్రీ నృసింహ జయంతి వేడుకలను ఈ నెల 30 గురువారం నుండి మే 01 శుక్రవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఏ రమాదేవి, ఆలయ అర్చకులు శేషం రఘుకిరణ్ చార్యులు మాట్లాడుతూ ఈనెల 30 గురువారం నృసింహ జయంతి సందర్భంగా ఉదయం 5-00 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రత్యక్ష అభిషేకం, ఉదయం 9-00 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ మూలమూర్తి హోమం, మే 1 శుక్రవారం నరసింహ స్వామి జన్మ నక్షత్రం ఉదయం 10-00 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణోత్సవం,మధ్యాహ్నం 1-00 గంటలకు అన్నప్రసాద విహరణ, సాయంత్రం 6-00 గంటలకు స్వామివారి ఊరేగింపు ఉంటుంది.కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదం స్వీకరించి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు పొందగలరు.హోమం, కళ్యాణంలో కూర్చునే భక్తులు ముందుగా గోత్రనామాలు నమోదు చేసుకోవలెను. కళ్యాణము రుసుము: రూ. 1000/-హోమము రుసుము: రూ. 1000/- వివరాలకు, ఇతర వివరాలకు ఆలయ అర్చకులు శేఖం రఘుకిరణ్ ఆచార్యులు సెల్: 9000760076 సంప్రదించగలరని కోరారు.

## నేడు జాజాపూర్ లో హిందూ సమ్మేళనం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి :**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 29న నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో జాజాపూర్ ఉప మండలం హిందూ సమ్మేళనం సాయంత్రం 5.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు మ్యాడమ్ ఆనంద్ తెలిపారు.ఈ సమ్మేళనానికి ముఖ్యవక్తలుగా సీనియర్ జర్నలిస్ట్ రాకా సుధాకర్, కర్ణాటక కోడ్ల శంభులిగేశ్వర విరక్త మఠాధిపతి శంభులింగేశ్వర స్వామి, సామాజిక కార్యకర్త భార్గవి కళ్యాణి పాల్గొని మార్గ దర్శనం చేస్తారని తెలిపారు.స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగే హిందూ సమ్మేళనంలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**కంగ్టి, ఏప్రిల్ 28,మన సాక్షి :**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి,ఎంపీడీవో,మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు మంత్రి వివేక్ పరామర్శ

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామ శివారులో గల ఎన్ సీసీ సిమెంట్ బ్రిక్స్ కంపెనీ ప్రాజెక్ట్ ప్రమాదంలో ఒక్కసారిగా వీసిన తీవ్ర గాలుల ప్రభావంతో పని ప్రదేశంలో 212 టన్నుల భారీ క్రేన్ అదుపుతప్పి అక్కడే పనిచేస్తున్న కూలీలపై పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు కూలీలు మృతి చెందారు. గాయపడ్డ బాధితులను మంగళవారం ఉదయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో గల లలిత, గాయత్రి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన 12 మందికి మెరుగైన చికిత్సను అందించాలని వైద్యులకు సూచించారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు కార్మికులు మృతి చెందడం తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. మృ తుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు వ్యక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో ధైర్యం కలగాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, కోఆప్షన్ సభ్యులు మహమూద్, నాయకులు గోపాల్ రెడ్డి, చంద్రమౌళి, పాండురంగారెడ్డి, అధికారులు ఉన్నారు.

# పౌరుడి చేతిలో వజ్రాయుధం సమాచార హక్కు చట్టం






## రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ప్రధాన కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డి

**నల్లగొండ, ఏప్రిల్ 28,మన సాక్షి:**

ప్రభుత్వ అధికార యంత్రంగాలలో పారదర్శకత, బాధ్యతను కలిగి ఉండేందుకు సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధం లా పనిచేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులు, అధికార యంత్రాంగాలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్య దేశంలో సమాచారం ఉంటేనే ప్రజలకు ఉపయోగమని, అయితే అలాంటి సమాచారాన్ని అందించే బాధ్యత పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. ప్రతి పబ్లిక్ అథారిటీ పారదర్శకంగా, బాధ్యతగా సేవలు అందించేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని చాప్టర్లు, సెక్షన్లు, ఉపవిభాగాలు తదిత అంశాలపై ఆయా సెక్షన్ల వారిగా కూలంకషంగా వివరించారు. సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు పౌరునికి ఉండడంతో పాటు, రికార్డులను, క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేసే అధికారం కూడా ఉందని తెలిపారు. అధికార యంత్రాంగాలు పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా సమాచార హక్కు చట్టం, సెక్షన్ 4(1 )బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చే లా అధికార యంత్రంగాలు తయారు కావాలని, ముఖ్యంగా పబ్లిక్ అథారిటీ బాధ్యతలు, విధులు ,నిర్వర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు 4 (1) బి రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని, వీటన్నిటిని ప్రజలకు తెలిసే విధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు భారతదేశంలో అమలు చేస్తున్న వివరాలు తెలియజేస్తూ అధికార యంత్రంగాలు,పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రపంచంలో సమాచార హక్కు చట్టం అమల్లో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని ఆయన వెల్లడించారు. 1766 లో స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం కమిషన్ అమలు చేయడం ప్రారంభమైందని, 2005 సంవత్సరంలో భారత దేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. మరో సమాచార కమిషనర్ భోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు, ఉద్దేశాలు, 41ఎ కింద ఇచ్చే సమాచారం తెలియజేస్తూ ఎప్పటికప్పుడు 4 (1) (బి) రిజిస్టర్ వివరాలను అప్డేట్ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రంగాల పై ఉందని, 60 నుంచి 70 శాతం అప్పీల్స్ ఫోర్ వన్ బి పైనే వస్తున్నాయని, మరింత సమర్థవంతంగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతను ఆయన తెలిపారు. మరొక కమిషనర్ పీవీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలోని 6(3) కింద దరఖాస్తును బాగా పరిశీలించి, చదివి ఇతర పిఐఓలకు పంపించాలని, మొదటి అథారిటీ సరైన విధంగా చర్య తీసుకుంటే రెండవ అప్పులెట్ అథారిటీకి ఎలాంటి అప్పీల్స్ రావని, అలాగే రికార్డులు సరిగా నిర్వహించాలని సూచించారు. చివరగా రాష్ట్ర సమాచార కమిషనర్ మోషిన్ పర్వీన్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార కమిషన్ ద్వారా వచ్చే నోటీసులు, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫోర్ వన్ బి రిజిస్టర్, దరఖాస్తుల రిజిస్టర్, ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ తదితర అంశాలను వివరించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఎప్పటికప్పుడు దరఖాస్తులను జిల్లా , మండల అధికారులతో సమీక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా అప్పీల్లను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు .జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఎఫ్ఓ రాజశేఖర్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు ఉన్నారు.

# ఎల్.ఎల్.బి విద్యార్థికి ఆర్థిక సహాయం

**గుర్రంపోడు, ఏప్రిల్ 28,మన సాక్షి:**



ఉన్నత చదువులు చదవాలనే పట్టుదల కలిగిన పేద విద్యార్థులకు ఎన్నారై నాగులవంచ సందీప్ రావు అండగా నిలిచారు. మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన సంకటి అంబేద్కర్ అనే విద్యార్థి సిద్ధిపేటలోని వినాయక లా కాలేజీలో ఎల్.ఎల్.బి అభ్యసించడానికి సందీప్ రావు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. సందీప్ రావు పంపిన ఈ నగదును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు విద్యార్థికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. విదేశాల్లో స్థిరపడినా పుట్టిన గడ్డపై మమకారంతో సందీప్ రావు విద్యార్థుల భవిష్యత్తు కోసం తోడ్పాటు అందించడం అభినందనీయమని కొనియాడారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థిని దీవించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, రాంబాబు, బలరాము, కుందారపు యాదగిరి, బాషపాక యాదయ్య, ఖాసీం, నాగులవంచ శ్రీనివాసరావు,సిరాజు ఇతర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జలధార జలహారతి పనులు పరిశీలన

**రామసముద్రం,ఏప్రిల్ 28,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో జలధార జలహారతి కార్యక్రమంలో పనులు వేగవంతం చేయాలని ఏపీఓ మాధవి సూచించారు. మంగళవారం అరికల గ్రామ పంచాయతీ లో చెరువు కాలువలో జరుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కాలువ పనులు నాణ్యత లోపించకుండా చేసి మన గ్రామ చెరువులకు నీరు చేరి భవిష్యత్తులో నీటి వృధాను అరికట్టడానికి సహకరించాలని సూచించారు. ప్రతి కూలీకి 125 రోజులు పని దినాలు పెంపు సకాలంలో వేతనాలు చెల్లింపు జరుగుతుందని నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ సంకల్పం జలధార జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ మాధవి, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆమనగల్లు,ఏప్రిల్ 28,మన సాక్షి:**




లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు నేతృత్వంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్టార్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నియో పోలీస్ సంయుక్తంగా యాచారం గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఒక సేవా సంస్థ అని వారు అందించే వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, పిలుపునిచ్చారు. ఈ క్యాంప్లో ప్రధాన ఆకర్షణగా యశోదా ఆసుపత్రి కి చెందిన వైద్యుల ప్రత్యేక బృందం పాల్గొని 100 మందికి పైగా వ్యక్తులకు ఉచితంగా పూర్తి కార్డియాక్ పరీక్షలు 2డి ఎకో ఈసీజీ నిర్వహించారు. సాధారణంగా ఈ పరీక్షలకు బయట రూ. 1500 నుండి రూ. 2000 వరకు ఖర్చవుతుందని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్ స్టార్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఆర్.అశోక్ కుమార్ రెడ్డి ప్రధాన స్పాన్సర్గా వ్యవహరించారు. మొత్తం కార్యక్రమాన్ని రీజన్-5 జోన్-1కి చెందిన జడ్సి లయన్ పి.సంజీవ్ రెడ్డి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్సి సర్దార్ సంతోక్ సింగ్,వైస్ ప్రెసిడెంట్ లయన్ పి.తిరుపతి రెడ్డి,చందర్ బుడగ తాటి శ్రీనివాస్ శంకర్ గాజుల జి ఎస్ రెడ్డి లు హాజరయ్యారు. అలాగే డిస్ట్రిక్ట్ స్థాయి నాయకులు లయన్ నరేందర్ రెడ్డి పీఎంసీసీ ఏరియా లీడర్ పీడీజీ లయన్ చెన్నా కిషన్ రెడ్డి డీజీ ఎలెక్ట్ సురేష్ జిగ్నాని ఎస్వీడీజీ ఎలెక్ట్ పిఆర్కె నాగరాజు క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య ఇతర క్యాబినెట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంప్లో సుమారు 350 మందికి పైగా ప్రజలు వివిధ ఆరోగ్య సేవలను పొందారనీ క్లబు పిఆర్ఓ ఎంఏ పాషా తెలిపారు. అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చికిత్సలు మందులు అందజేయడం జరిగింది. జోన్ చైర్మన్ జె.లింగయ్య,డా.దామోదర్ రెడ్డి,డా.వెంకట్ రెడ్డి, డా.మహేశ్వర్ రెడ్డి,ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,లయన్స్ క్లబ్ హైదరాబాద్ స్టార్స్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి,నియో పోలీస్ క్లబ్ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, జె.రమేష్,పి. వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్,డా. శ్రీనివాస్,సురేందర్ రెడ్డి,పవన్, శ్రీకాంత్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,వైద్యులు చంద్రకాంత్, శ్రీకాంత్ రెడ్డి,సురేష్ రెడ్డి లు కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# డాక్టరేట్ సాధించిన రైతు కూలీ బిడ్డ రామగిరి శేఖర్..!

**నాచారం,ఏప్రిల్ 28,మన సాక్షి:**



మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలోని రైతు కూలీ కుటుంబానికి చెందిన రామగిరి లింగయ్య - రత్న ల పెద్దకొడుకు శేఖర్ తల్లితండ్రుల కష్టాన్ని చూసి చలించి ఉన్నత చదువులకోసం సారంగపల్లి ఊరు నుంచి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేరుకొని బిజినెస్ మేనేజ్మెంట్లో పీఎచ్డి సీటుని సాధించి, ప్రొఫెసర్ డా.ఆర్. వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో ది రోల్ ఆఫ్ కన్స్యూమర్ డ్యూరబుల్ ఫైనాన్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ ఇన్ హైదరాబాద్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా డా. రామగిరి శేఖర్ కు పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. 100 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీలో పీఎచ్డి పరిశోధన పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో సంతోషకరమని శేఖర్ తెలిపారు. పీఎచ్డి పరిశోధనలో మార్గదర్శకులు ప్రొఫెసర్ డా.ఆర్.వెంకటేశ్వర్లు ప్రోత్సహించి పరిశోధన దిగ్విజయంగా పూర్తి చేయటానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డులో 'గుర్రంపోడు' క్రీడాకారుల జోరు..!

**హైదరాబాద్లో సామూహిక కరాటే ప్రదర్శన**

**గుర్రంపోడు, ఏప్రిల్ 28,మన సాక్షి :**



అంతర్జాతీయ వేదికపై గుర్రంపోడు మండల క్రీడాకారులు మెరిశారు. హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జయంత్ రెడ్డి ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ, విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ సామూహిక కరాటే ప్రదర్శనలో వీరు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల నుండి క్రీడాకారులు తరలివచ్చిన ఈ ఈవెంట్లో, గతంలో ఉన్న 8 నిమిషాల రికార్డును అధిగమించి ఏకధాటిగా 11 నిమిషాల పాటు కరాటే పంచులు, బ్లాకులతో అద్భుత ప్రదర్శన ఇచ్చి సరికొత్త రికార్డు నమోదు చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ రికార్డు సాధించిన షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ ఒ డైరెక్టర్ నాంపల్లి కనకారావు, కట్టవారిగూడెం వాసి కట్ట అయోధ్య రాములుకు మండల కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. గిన్నిస్ బుక్ ప్రతినిధి స్వప్నిల్ చేతుల మీదుగా రికార్డు పత్రాన్ని అందుకున్న వీరిని స్థానికులు ఘనంగా సన్మానించారు. గిన్నిస్ విజేతలను అభినందించిన గుర్రంపోడు మాజీ జెడ్పీటీసీ గాలి సరిత రవికుమార్ గౌడ్, గుర్రంపోడు సర్పంచ్ జాల యాదయ్య, కట్టవారిగూడెం సర్పంచ్ చాడ ప్రమీల చక్రవర్తి, సెయింట్ మేరీస్ స్కూల్ హెచ్ఎం జోసెఫ్, గుర్రంపోడు ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి, కట్టవారిగూడెం ఉపసర్పంచ్ పర్వనబోయిన రాధా వెంకన్న, బీఆర్ఎస్ మండల నాయకులు కూన్ రెడ్డి సైదిరెడ్డి, నారోజు శ్రీకాంత్, షావోలిన్ షోటోఖాన్ జనరల్ సెక్రెటరీ సింధు లవ కుమార్, కట్ట శ్రీను, షేక్ అబ్జల్, మారగోని నరసింహ, షేక్ మోహిన్, కట్ట మల్లేష్,షేక్ తాజుద్దీన్, మారగోని యాదయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై మండల కీర్తిని చాటినందుకు విజేతలను ప్రత్యేకంగా కొనియాడారు

# సిరి రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు




**శివంపేట,ఏప్రిల్ 28,మన సాక్షి:**

జాతర ఉత్సవాల్లో భాగంగా మూసాపేట్ లో గ్రామంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసిన జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిన్ రెడ్డి. శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధాకృష్ణ గౌడ్. శ్రీశైలం యాదవ్. నర్సాపూర్ మండలంలోని మూసాపేట గ్రామంలో ఉన్న జాతర ఉత్సవాల్లో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకుని పూజలు చేసి ముందుగా జిల్లా గ్రంథాలయం చైర్మన్ చిలుముల సుహాసిన్ రెడ్డిని. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడ కంచి సుదర్శన్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధాకృష్ణ గౌడ్, శ్రీశైలం యాదవ్ నాయకులు కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# బీసీ కులగణనపై కేంద్రం స్పష్టత ఇవ్వకపోతే ప్రధాని పర్యటనను అడ్డుకుంటాం..!

**నల్లగొండ, ఏప్రిల్ 28, మన సాక్షి:**



బీసీ కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా జాతీయ జన గణనలో దేశ ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం బీసీలను నమ్మించి మోసం చేయడమైననీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నల్లగొండలోని బీసీ నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్ నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 2025 రోజున ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్లో ఈ దప జరిగే జాతి జనగణనలో సమగ్ర కులగననా చేపడతామని నిర్ణయం తీసుకొని తీరా నిన్నటి నుండి జరుగుతున్న జాతి జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించకుండా కేంద్రం బీసీలను పచ్చి మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నలతో ప్రశ్నావళిని రూపొందించి 34వ ప్రశ్నగా బీసీ కుటుంబాలను ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు బీసీ కులాలను లెక్కించకుండా జాతి జన గణన ఎన్నిసార్లు చేపట్టిన బీసీలకు ఒరిగేది ఏమీ లేదని బీసీలకు ప్రయోజనం లేని జాతి జనగణన ఎవరికోసమని ఆయన ప్రశ్నించారు బీసీ కులగణనపై బిజెపి సమాధానశీ ఇవ్వకుంటే మే 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టబోయే తెలంగాణ పర్యటనను అడ్డుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. మహిళా బిల్లు అడ్డుకునేవారు మహిళా ద్రోహులు అంటున్న బిజెపి బీసీ మహిళలకు సబ్ కోట కల్పిస్తామని ఎందుకు అనడం లేదని ఆయన ప్రశ్నించారు. మహిళా బిల్లు పేరుతో మరో 80 సంవత్సరాలు అగ్రకులాలే అధికారంలో ఉండాలని ఉంటారని, మహిళా బిల్లు వలన అగ్రకుల నాయకుల భార్యలు, వారి కుటుంబ సభ్యులు మాత్రమే మహిళా విలువల్ల లబ్ధి పొందుతారని నిజమైన బీసీ మహిళలకు మహిళా విలువల్ల ఏమాత్రం లాభం లేదని ఆయన తెలిపారు బీసీ డిమాండ్ల సాధన కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సుంకర మల్లేష్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్దం

జాజుల లింగం గౌడ్, సాయిబాబా ముదిరాజ్, గూడూరు భాస్కర్, జేల్లా ఆదినారాయణ, నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిల్లో వసతులు కల్పించాలి

**కరీంనగర్ ఏప్రిల్ 28, మన సాక్షి :**

కరీంనగర్ నగరంలోని వందలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్యా కేంద్రంగా వెలుగొందుతున్న అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రస్తుతం నిర్వహణ లోపంతో కొట్టుమిట్టాడుతోందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రతిరోజూ పోటీలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఇక్కడ చదువుకుంటున్నారని, అయితే పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం వలన వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా అనుభవం కలిగిన లైబ్రేరియన్, అటెండర్లు, భద్రతా సిబ్బంది మరియు కంప్యూటర్ ఆపరేటర్ల నియామకం తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. స్టడీ సర్కిల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, సరిపడా లైటింగ్ మరియు ఫ్యాన్లు లేకపోవడం

విద్యార్థుల అభ్యాస వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని విమర్శించారు. ఆధునిక విద్యా అవసరాలకు అనుగుణంగా, డిజిటల్ లైబ్రరీ ఉచిత వై-ఫై సదుపాయం, తాజా పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే విద్యార్థుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు 24 గంటల భద్రత కల్పించాలన్నారు.

## డ్రగ్స్ నివారణ పై ప్రజలకు అవగాహన

**పెన్ పహాడ్,ఏప్రిల్ 28,మన సాక్షి:**



డ్రగ్స్ నిర్మూలనపై మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై కస్తాల గోపికృష్ణ పెనపహాడ్ మండల కేంద్రంలో ప్రజలకు అవగాహ కర్యక్రమం నిర్వహించి సైబర్ మోసాల నివారణ,మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలనపై మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మన పిల్లలను సమాజాన్ని డ్రగ్స్ భారి నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై తెలిపారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్కు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. యువత డ్రగ్స్ అలవాటు పడి ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారని మత్తులో నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు

## మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు..!

**పెన్ పహాడ్, ఏప్రిల్ 28,మన సాక్షి:**




కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు వ్యతిరేకం కాదని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే డీలిమిటేషన్ బిల్లుతో మహిళా బిల్లును ప్రవేశపెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించింది తప్ప మహిళా బిల్లును కాదని స్పష్టం చేశారు. బిజెపి పార్టీ అసలు విషయాన్ని దాచిపెట్టి మహిళ ఆగ్రహ సభల పేరిట నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.మహిళల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన బడుగు బలహీన వర్గాల మేలుకోరే పాలనని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు 52 రోజులు సమ్మె చేసిన స్పందించలేదని గుర్తు చేశారు. కానీ ప్రజా ప్రభుత్వంలో కేవలం రెండు రోజుల్లోనే ఆర్టీసీ సమ్మె విరమణకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా నోడల్ ఆఫీసర్ గా తుల శోభారాణి

**గోదావరిఖని,ఏప్రిల్ 28,మన సాక్షి:**



తెలంగాణ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ వారితో సమన్వయం చేయడానికి పెద్దపల్లి జిల్లా నోడల్ ఆఫీసర్ గా అంతర్గాం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న తుల శోభారాణి నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆమోదం తో జిల్లా విద్యాధికారి శారద నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వారితో సమన్వయం చేస్తూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను నోడల్ ఆఫీసర్ గా నియామకం చేసినందుకు జిల్లా కలెక్టర్, విద్యాధికారి లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నోడల్ అధికారిగా శోభారాణి ఎంపిక పట్ల పెద్దపెల్లి జిల్లా యువజన క్రీడల అధికారి అక్కపాక సురేష్, జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు కే. శ్రీనివాస్, విజయ్, శైలజ మాధవి, మాధురి తదితరులు అభినందనలు తెలిపారు.

## మేడే వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**గోదావరిఖని,ఏప్రిల్ 28,మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మేడే వేడుకలు జరుపుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్ పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో మేడే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం 1886 లో చికాగో నగరంలో జరిగిన కార్మిక పోరాటం లో ఎంతో మంది కార్మికులు పోలీసులు జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందారని వారి త్యాగ ఫలితమే ఎనిమిది గంటల పని దినం అని ఆయన అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించి అమలు చేయాలని పూనుకున్నారని ఆయన విమర్శించారు. లేబర్ కోడ్ ల వల్ల కార్మిక చట్టాలు అమలు కావని, పని గంటలు పెరుగుతాయని, పెన్షన్, సర్వీస్ గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ మొదలైన సామాజిక సంక్షేమం రద్దు అవుతాయని దీని వల్ల కార్మిక వర్గం చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు ఎం.ఎ.గౌస్, పూసాల రమేశ్, అటికేటి రాజు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దారి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**గోదావరిఖని,ఏప్రిల్ 28,మన సాక్షి:**



రామగుండంనియోజకవర్గంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న దారి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణ పనులు సాఫీగా పూర్తై, ప్రజలకు ఆధ్యాత్మిక క్షేమం కలగాలని కోరుతూ మైసమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దారి మైసమ్మ తల్లి కరుణతో రామగుండం ప్రాంతం సుఖశాంతులతో అభివృద్ధితో ముందుకు సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్పత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం

**వెల్దండ,ఏప్రిల్ 29,మన సాక్షి:**



వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామానికి చెందిన సామ మహేష్ గత కొన్ని రోజులు గా ఆరోగ్య సమస్యతో బాధపడుతూ.. హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మహేష్ వారి కుటుంబన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటానన్ని మనోధైర్యం చెప్పి తక్షణ హార్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాఘయిపల్లి ఉప్ప సర్పంచ్ మెండె కొండల్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బర్కం గణేష్, రాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు బోనాలు,దీపాలు సమర్పించిన గ్రామస్థులు

**రామసముద్రం ఏప్రిల్ 28,మన సాక్షి:**



అన్న మయ్య జిల్లా రామసముద్రం మండలం లోని ఆర్ నడింపల్లె గ్రామంలో కొలువైన గ్రామ దేవతలకు భక్తి శ్రద్దలతో బోనాలు, దీపాలు మోసి నడింపల్లె గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఆలయాలను గ్రామాన్ని విద్యుత్ దీపాలంకరణ పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు,మంగళవారం రాత్రి ఉత్సవాలు ప్రారంభమైన గంగ జాతర ఉత్సవాలు తెల్లవారి జామున గ్రామస్థులు శాస్త్రో ధికంగా బలి చాట నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు పెద్ద ఎత్తున గంగమ్మలఆలయాలకు చేరుకుని కాయ, కర్పూరం, దీపాలర్పించి గ్రామాన్ని చల్లగా చూడాలంటూ ప్రార్తించారు. ఈ దీపోత్సవం లో డ్రమ్స్ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకలు తిలకించడానికి గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కర్ణాటక నుండి బంధువులు భారీగా హాజరై ఉత్సహాలను తిలకించారు . ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై హృషికేశవ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. గ్రామపెద్దలు, గ్రామప్రజలుమాట్లాడుతూ ఆర్ నడింపల్లె గ్రామంలో గంగజాతర 2013లో జరిగిందని 13సంవత్సరాలు తరువాత ఈ గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు కలిసికట్టుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.ఈ గంగమ్మ జాతర రాజకీయ ప్రముఖులు, అధికారులు బంధువులు రాకతో గ్రామంలో అధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొన్నది .

## మంటలు ఆర్పటంతో తప్పిన ప్రమాదం

**నడిగూడెం,ఏప్రిల్ 28,మన సాక్షి :**



నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కనగల రాజావారు నిర్మించిన బావి వద్ద చెత్తా చెదారంతో పూడిపోగా అట్టి చెత్తకు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మంటలు రావటంతో చుట్టుపక్కల ప్రజలు చూసి సర్పంచ్ కు పోలీస్ వారికి సమాచారం అందించడంతో వెంటనే ఆ ప్రాంతానికి చేరుకొని ప్రజలు, పోలీసులతో కలిసి సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మంటలు ఆర్పటంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. బావి చుట్టుపక్కల నాలుగైదు గడ్డివాములు ఉండటంతో గడ్డివాములకు మంటలు అంటుకుంటే భారీ ప్రమాదాలు జరిగేవేమోనని ప్రజలు ఆందోళన చెందారు. కోదాడ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తి స్థాయిలో మంటలు ఆర్పటంతో ప్రమాదం తప్పడంతో ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రతాపరెడ్డి, శ్రీను,గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలల భద్రత,డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

**గరిడేపల్లి,ఏప్రిల్ 28, మన సాక్షి:**




గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి మండల కేంద్రంలో ప్రజలకు అవగాహ కర్యక్రమం నిర్వహించి సైబర్ మోసాల నివారణ, మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలనపై మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మన పిల్లలను సమాజాన్ని డ్రగ్స్ భారి నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై తెలిపారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్కు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. యువత డ్రగ్స్ అలవాటు పడి ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారని మత్తులో నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు

## ఆలయ నిర్మాణానికి రూ:5 లక్షల విరాళం అందజేత

**వెల్దండ,ఏప్రిల్ 28,మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివాలయం ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు గోలి శ్రీనివాస్ రెడ్డి రూ, 5 లక్షల విరాళాన్ని చెక్కును ఆలయం కమిటీ సభ్యులకు తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో గోలి గోవర్ధన్ రెడ్డి,గోలి రాజేందర్ రెడ్డి ,గోలి విష్ణువర్ధన్ రెడ్డి,అల్లె సందీప్ ,గంగపుత్ర ,కేశమోని రామచంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గేట్ వాల్ కు మరమ్మతులు



**వెల్దండ, ఏప్రిల్ 28,మన సాక్షి:**

వెల్దండ మండలం పరిధిలోని చెర్కూరు గ్రామంలో మంగళవారం వాటర్ ట్యాంకగ్గర గ్రామానికి వాటర్ సప్లైచేసే మెయిన్ గేట్ వాల్ పాడవడం జరిగింది.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు తక్షణమే స్పందించి ఎండాకాల దృష్టి పెట్టుకొని ప్రజలకు నీటి సమస్యలు ఉండకూడదని ఉదయం తెలిసిన వేంటన నూతన గెట్వాల్ తెప్పించి రిపేరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్,వార్డు మెంబర్ లాలయ్య గారు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు గౌరీ శంకర్, శశిధర్, సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కరాటే మాస్టర్ చందు

**గోదావరిఖని,ఏప్రిల్ 28, మన సాక్షి:**



నగరం లోని ఫైవ్ఇంక్లైన్ ఏరియాకు చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ వ్యవస్థాపకుడు, కరాటే మాస్టర్ పసునూటి చందు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు. ఈనెల 26న హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కటా ప్రోగ్రాంలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొనగా, చందు కేవలం 20 నిమిషాల్లో 40సార్లు కరాటే కటా ప్రదర్శన చేసి వరల్డ్ రికార్డ్ సాధించి గిన్నిస్ బుక్ లో తన పేరు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి కరాటే పై ఆసక్తి, నిరంతరం సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, గురువుల మార్గదర్శకత ఉంటే ఎవరైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. కాగా చందు ఈ ఘనత సాధించడంపట్ల ఎస్ఎస్కెఐ ఇండియా చీఫ్ రచ్చ శ్రీను బాబు, పెద్దపల్లి జిల్లా కరాటే దూ అసోసియేషన్ మాస్టర్లు పసునూటి శంకర్, తగరపు శంకర్, కరాటే శ్రీనివాస్, ఒడ్డెపల్లి సురేష్, మంథని నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## డిప్యూటీ సిఎంపిఆర్ఓ మధుసూదన్ మృతికి సంతాపం..!

**మిర్యాలగూడ,ఏప్రిల్ 28, మన సాక్షి :**




ఉపముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మారబోయిన మధుసూదన్ గుండెపోటుతో మరణించడంతో ఆయన పార్థివ దేహానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఆర్ అండ్ బీ , సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఇంచార్జులు, సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటిని వృధా చేయకుండా క్రమ పద్ధతితో సద్వినియోగ పరచుకోవాలి

**చింతపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం అందిస్తున్న మిషన్ భగీరథ నీటిని వృధా చేయకుండా ప్రతి ఇంటికి చేరే విధంగా పాలకులు కృషి చేయాలని మిషన్ భగీరథ ఏఈ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని హెమంతాలపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా జల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ ఘర్ జల నినాదంతో ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని, అందించే మిషన్ భగీరథ నీటిని వృధా చేయకుండా సద్వినియోపరచుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి త్రాగునీటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మిషన్ భగీరథ డి ఈ ఈ, పంచాయతీరాజ్ ఏ ఈ అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వృద్ధ మహిళ మృతి..!

**అనంతగిరి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన కనగాల రామకోటమ్మ (72) ట్రాక్టర్ ఢీకొని చనిపోయినట్లు,ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపారు. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రామకోటమ్మ తమ ఇంటి నుంచి బజార్ కు వెళ్తుండగా ఇసుక ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్, ట్రాక్టర్ ను అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా ఒక్కసారిగా రివర్స్ తీసుకుని బజారు గుండా వెళ్తున్న మృతురాలైన రామకోటమ్మ ను ఢీ కొట్టి తన పై నుండి ట్రాక్టర్ ట్రాలీను పోనివ్వగా, మృతురాలి తల ఛిద్రం అయ్యి, కాళ్లకు, చేతులకు, నడుములకు బలమైన గాయాలయి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. మృతురాలు కొడుకు కనగాల శేషయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు

# నగరంలో వీధులు విశాలంగా ఉంచుకోవాలి

**గోదావరిఖని,ఏప్రిల్ 28,మన సాక్షి:**



నగరంలోని వీధులు విశాలంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను కోరారు. వార్డు సందర్శన లో భాగంగా మంగళ వారం 47 వ డివిజన్ మార్కండేయ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి , నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ఆక్రమించి ఇంటి ముందు గద్దెలు , మెట్లు నిర్మించడం , చెట్ల కొమ్మలతో , పిచ్చి చెట్లతో దారి మూసుకుపోయేలా చేయడం వలన ప్రమాదాలు జరుతున్నాయని అన్నారు. . ఎం ఎల్ఏ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా డ్రైనేజ్ పూడిక తీత , పిచ్చి చెట్ల తొలగింపు వంటి స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా ఎం ఎల్ ఎ కోట్లాది రూపాయలు మంజూరు చేయిస్తున్నారని అన్నారు . సుమారు రూ. 800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్న తరుణంలో మిగిలిపోయిన ప్రాంతాల్లో కూడా రోడ్లు , యు జి డి వేయడంతో పాటు స్థానికుల కోరిక మేరకు హనుమాన్ గుడి వీధిలో కల్వర్ట్ కూడా నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడానికి జరుగుతున్న ప్రయత్నానికి తమ వంతుగా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. కాగా మేయర్ ఆదేశాల ప్రకారం జి సి బి యంత్రాలతో మార్కండేయ కాలనీ మేజర్ నాలాలో పూడిక తొలగించే పనులు చేపట్టారు . నాలా ప్రక్కన ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయించారు. ఇండ్ల ముందు స్థలం ఆక్రమించి నిర్మించిన గద్దెలు తొలగించారు. రోడ్డు మీదకు వేలాడుతున్న చెట్ల కొమ్మలను నరికివేశారు , గోడల ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లను , పొదలను తొలగించి వీధులు విశాలంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు . ఈ సంధర్భంగా స్థానికులు నోటు పుస్తకాలు అందించి మేయర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వడ్లూరి రవి, నగర పాలక సంస్థ ఇ ఇ. పి వి. రామన్, టి పి ఎస్ నవీన్ , డి ఇ ఇ అఫ్తాబ్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , జవాన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు పొందండి

**గరిడేపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమములో బాగంగా గరిడేపల్లి, మండల కేంద్రంలో గల రైతువేధిక వద్ద గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి డాక్టర్ సుకుమార్, గౌక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొని రైతులకు సాగు పద్దతుల గురించి సలహాలు, సూచనలు ఇప్పటం జరిగింధి. ఈ కార్ల క్రమములో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతు యూరియా మరియు ఇతర రసాయన ఎరువుల వాడకాన్ని గునీయంగా తగ్గించాలని, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులని వాడాలని తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమములో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ మాట్లాడుతు రైతులు ఒకేరకమైన పంటను వేయకుండా పప్పు దాన్యాలు, నూనె గింజలు మరియు కూరగాయల సాగు చేసుకోని. పచ్చిరొట్ట పంటల సాగు చెపట్టటము ద్వారా నేల సారాన్ని పెంపోందించుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి ప్రియతంకుమార్,విస్తరణాధికారులు, హేమ బందు, త్రివేణి, శారధ, రైతులు, చంద్రారెడ్డి కాకునూరి వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, అఖిల్, కృష్ణ, నరేందర్, తతిధరులు పాల్గొన్నారు.,

# కాంగ్రెస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి

**గరిడేపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ లను వారు మంగళవారం రోజు గారకుంట తండాలో గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు సైదానాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు సభ్యులు జలేంధర్, జయరాం, ఝాన్సీ, గ్రామ పెద్దలు బాలు, భంగి, దేవ్లా తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య చొరవ..!

**బాధిత కుటుంబాలకు ఎన్సీసీ కన్స్ట్రక్షన్ కంపెనీ భారీ ఆర్థిక సాయం**

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



శంకర్‌పల్లి మండలం మహాలింగాపురంలో ఇటీవల చోటు చేసుకున్న ఘోర క్రేన్ ప్రమాదం బాధిత కుటుంబాలకు ఎన్సీసీ కన్స్ట్రక్షన్ కంపెనీ అండగా నిలిచింది. సోమవారం సాయంత్రం వీచిన భారీ ఈదురుగాలులకు క్రేన్లు కూలి ఐదుగురు వలస కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనపై చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కంపెనీ యాజమాన్యంతో మంగళవారం జరిపిన సుదీర్ఘ చర్చలు ఫలించాయి. మరణించిన ఐదుగురు కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున భారీ ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. అలాగే, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న 12 మంది కార్మికులకు తక్షణ సాయంగా ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు అందజేయనున్నట్లు ప్రకటించింది. ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# కిషోర బాలికలకు చట్టాల పై అవగాహన

**గరిడేపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



గరిడేపల్లి మండల పరిధిలోని కస్తూరి భా గాంధీ స్కూల్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సూర్యాపేట జిల్లా వారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో హుజుర్నగర్ ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీలిఖిత మాట్లాడుతూ విద్యార్థులకు బాలల హక్కులు, బాలలపై జరుగుతున్న నేరాలు, వాటి నివారణకు ఉన్న చట్టాలు కిషోర బాలికలకు గర్భధార గురించి వివరించారు. ప్రతి విద్యార్థి సురక్షితంగా, గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉంటారని తెలిపారు. బాలలపై జరిగే వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు వంటి సమస్యలు చట్టపరంగా నేరాలని చెప్పారు. బాలల పరిరక్షణ అధికారి సాయి త్రిలోక్ మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో చట్టం గురించి వివరించి, బాలలపై లైంగిక దాడులు జరిగితే వెంటనే ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. గరిడేపల్లి మండల సూపర్వైసర్స్ రేవతి ధరణి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాలల హక్కులపై అవగాహన పెరిగి, తమను తాము రక్షించుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ శైలజ,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ వంశీ ఉపాధ్యాయులు సుహాసిని, అనురాధ, కవిత ,సుశీల అంగన్వాడీ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మేజిస్ట్రేట్‌కి వీడ్కోలు సమావేశం



**ఆమనగల్లు,ఏప్రిల్ 28,మన సాక్షి:**

ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జ్ కాటం స్వరూప వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. న్యాయ మూర్తి ఆమనగల్లు కోర్టు నుండి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ సమక్షంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పెద్ద సంఖ్యలో హాజరై న్యాయ మూర్తి కి గజమాల శాలువాలు పూల మాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు. న్యాయ మూర్తి కోర్టుకు అందించిన సేవలకు గాను వారు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అండే కార్ యాదిలాల్ ఉపాధ్యక్షులు శేఖర్,ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,సంయుక్త కార్యదర్శి మధు గౌడ్,కోశాధికారి మల్లేష్,గ్రంథాలయ కార్యదర్శి గణేష్ గౌడ్,క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్,సర్దార్ నాయక్ సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, శ్రీనివాస్,కృష్ణయ్య, జానకి రాములు, సుధాకర్ రెడ్డి,దుడ్డు ఆంజనేయులు, మల్లేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి,మల్లేష్,సూపరిండెంట్ మురళీధర్, న్యాయ వాదులు రామకృష్ణ, మల్లేష్,జగన్ గౌడ్, మధు గౌడ్, కొప్పు కృష్ణ,మల్లేష్, శేఖర్, ఆంజనేయులు,శిరీష్,ప్రభు నాయక్,శ్రీశైలం,మహేష్, శ్రీనివాస్, లక్ష్మణ్,శిరీష,శైలజ, ప్రియాంక, న్యాయ వాదులు.కోర్టు సిబ్బంది, లు,ఉన్నారు.

# దళారులకు అమ్మి మోసపోవద్దు

**హన్వాడ,ఏప్రిల్ 28,మన సాక్షి:**



కష్టపడి పండించిన రైతు తన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సర్పంచి దీప్తి అన్నారు. మంగళవారం హన్వాడ మండలం పెద్ద ధర్పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచి గుముడాల దీప్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి గుముడాల దీప్తి మాట్లాడుతూ రైతులు తమ పంటను తప్పని సరిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎఫ్ సి ఐ కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని సూచించారు. బయట దళారులకు తక్కువ ధరలకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ ప్రసాద్, హన్వాడ మండల బిజెపి నాయకులు గుముడాల రఘురాం గౌడ్, ఉప సర్పంచ్ భరత్, మాజీ సర్పంచులు కృష్ణయ్య గౌడ్, రామస్వామి, బాలయల రవి, చిన్న యాదయ్య, పి వెంకటేష్, రైతులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడను పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతాం..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28, మన సాక్షి:**



మిర్యాలగూడను రానున్న రోజుల్లో ఒక ప్రధాన పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేస్తూ,ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఉమ్మడి నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం,స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత పాల్గొన్నారు... ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మిర్యాలగూడను రానున్న రోజుల్లో ఒక ప్రధాన పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.. భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా హైస్పీడ్ ట్రైన్లు,నేషనల్ హైవేలు,డ్రై పోర్ట్, గ్రీన్ ఫీల్డ్ హైవేల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి తెలిపారు.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 కోట్లతో ట్రైన్ హబ్ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు..దీనికి సంబంధించిన డీపీఆర్ ఈ ఏడాది నవంబర్ నాటికి పూర్తవుతుందని స్పష్టం చేశారు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు కేవలం రాష్ట్ర భవిష్యత్తు,అభివృద్ధి నిధుల కోసమేనని అన్నారు. నేషనల్ హైవేపై నిర్మించాల్సిన ఫ్లైఓవర్ పనుల గురించి ఇప్పటికే కాంట్రాక్టర్లతో చర్చలు జరిపామని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు.?హైవేపై ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.?కేంద్ర ప్రభుత్వానికి కూడా అధికారికంగా లేఖ రాశామని, జాతీయ రహదారి పై ఫ్లై ఓవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. హరీష్ రావు, కేటీఆర్ పనిలేక ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చాలా బలంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కూడా జిల్లాలోని 12 స్థానాలను క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో ఆకస్మికంగా తనిఖీ



**గుర్రంపోడు, ఏప్రిల్ 28,మన సాక్షి :**

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ కరుణశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఏర్పాట్లను వారు పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆకస్మికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు తప్పనిసరిగా టార్పాలిన్లు కట్టుకోవాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. అనంతరం ఇన్చార్జి మరియు సర్పంచ్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ వేగంగా జరుగుతున్నప్పటికీ, రవాణాకు లారీల కొరత ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తొందరగా లారీలను ఏర్పాటు చేయాలని ఆర్డీవోను కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీవో, రవాణా ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చామలేడు సర్పంచ్ శారద కిరణ్, సెంటర్ ఇన్‌చార్జ్ హరీష్, రెవెన్యూ సిబ్బంది,స్థానిక రైతులు పాల్గొన్నారు.

# 20 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత..!




**చింతపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం అందిస్తున్న పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతున్న విషయ సమాచారం మంగళవారం చింతపల్లి పోలీసులకు అందింది. విషయం తెలుసుకున్న చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి విరాట్ నగర్ సమీపంలో కాలనీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల శ్రీకాంత్ అనే వ్యక్తి అశోక్ లీ ల్యాండ్ ట్రాలీ లో అన్న బోయినపల్లి పరిసర గ్రామాల నుండి 40 బస్తాలు సుమారు 20 క్వింటాలు పిడిఎస్ బియ్యాన్ని ట్రాలీలో లోడ్ చేసుకుని హైదరాబాద్ వైపు వెళ్తుండగా చింతపల్లి మండల పరిధిలోని విరాట్ నగర్ స్టేజి వద్ద ఎస్సై ముత్యాల రామ్మూర్తి వారి సిబ్బందితో ఆ వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ వాహనంలో పిడిఎస్ బియ్యం కనిపించడంతో ఈ బియ్యం ఎక్కడ అని ప్రశ్నించగా శ్రీకాంత్ పోలీసులకు సరైన సమాధానం ఇవ్వలేకపోయాడు దీంతో పట్టుబడిన పిడిఎస్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్ తరలించి బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి శ్రీకాంత్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చౌడేశ్వరి మాతకు వైభవంగా కుంబోత్సవం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి :**



నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో శ్రీ చౌడేశ్వరి మాత బ్రహ్మో త్సవాలలో సందర్భంగా గత మూడు రోజుల నుండి అమ్మవారి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా కొనసాగాయి. మంగళవారం ఎంతో వైభవంగా దేవాంగ సమాజం సభ్యులు లతోపాటు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారి మహోత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కుంభోత్సవం నిర్వహిం చారు. అంతేకాకుండా మంగ ళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి మహిళలకు ముత్తయిదులను నిర్వహించిన అనంతరం అమ్మవారి కుంభోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. తదనంతరం శ్రీ చౌడేశ్వరి మాత ను భక్తులు దర్శించు కుని తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులు పునీతులయ్యారు. ఈ పూజా కార్యక్ర మంలోవివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు పాల్గొని అమ్మవారి పూజలు నిర్వహించారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

**కేతేపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**




ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 5.వ మహాసభల మంగళవారం ముగింపు సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతు,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు కురిపించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి వ్యవసాయ కూలీల ను మోసం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని, అదేవిధంగా ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తామని ప్రస్తుతం ఉన్న పెన్షన్ను 4000రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చి వాటి ఊసే ఎత్తడం లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన ఈ హామీని అమలు చేసేంతవరకు వ్యవసాయ కార్మికులు మండల వ్యాప్తంగా సమరశీలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఆయన తెలిపారు. మండల అధ్యక్షులుగా చింతపల్లి లూర్దు మారయ్య, ప్రధాన కార్యదర్శిగా చౌగోని నాగయ్య , కోశాధికారిగా కర్ర బాలయ్య, 22 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సుంకర సత్య య , గాదే సత్తిరెడ్డి, జనగాం ఎల్లయ్య , పెరిక మల్లయ్య ,తూముల మణెమ్మ, బొజ్జ వెంకటమ్మ ,లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి :**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారాయణపేట పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా రక్షణ చట్టాలు, లింగ వివక్షత నిర్మూలన,బాల్యవివాహాల నిషేధం, మారకద్రవ్యాల దుష్ప్రభావాలు వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, హెల్ప్‌లైన్ సేవలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత లింగ వివక్షతకు దూరంగా ఉండి సమానత్వాన్ని పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు.అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై స్పష్టత పెంపొందించడం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28, మన సాక్షి :**

జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ ( ఐ డి ఓ సి) భవన నిర్మాణ పనులను మే నెలాఖరు నాటికి పూర్తి చేసి జూన్ 2న ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక ఆర్.అండ్.బీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవనంలోని కలెక్టర్ ఛాంబర్, మీటింగ్ హాల్, వివిధ సెక్షన్ గదులలో కొనసాగుతున్న పనులను చూశారు. మిగిలిన పనులన్నీ మే నెలాఖరు వరకు పూర్తి చేసి జూన్ 2న కొత్త కలెక్టరేట్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించగా, ఆర్ అండ్ బీ అధికారులు జూన్ 2 వరకు నిర్మాణ పనులు పూర్తి కావడం సాధ్యం కాదని, జులై నెలలో పూర్తి అవుతాయని చెప్పారు. మ్యాన్ పవర్ పెంచుకుని ఎలాగైనా మే నెలాఖరు వరకు పూర్తి చేసే ప్రయత్నం చేయాలని కలెక్టర్ మరోసారి అధికారులకు సూచించారు. అయితే నూతన కలెక్టరేట్ భవన నిర్మాణానికి మంజూరైన నిధులు సరిపోవడం లేదని అదనంగా నిధులు కావాలని అధికారులు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. కలెక్టరేట్ భవనంలో అవసరమైన ఫర్నిచర్ టెండర్ ఎవరు తీసుకున్నారనీ, మిగతా ఫర్నిచర్ అంతా సమకూర్చాలని ఆమె ఆదేశించారు. భవన ఆవరణలో గ్రీనరీ, వాహనాల పార్కింగ్, అంతర్గత రహదారుల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్.ఈ. వెంకట రమణ, డీ.ఈ. రాములు, ఏ ఈ లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం..!

- జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు

**పెన్ పహాడ్, ఏప్రిల్ 28,మన సాక్షి:**




డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం బాలికల విద్యను ప్రోత్సహిద్దామని జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు అన్నారు. మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా నిలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మిషన్ వాత్సల్య పథకం క్రింద జిల్లా బాలల పరిరక్షణ విభాగం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కిషోర బాలికల గర్భధారణ, మాదక ద్రవ్యాల వినియోగం, నిర్మూలన, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బాలికలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు జీవిత లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చదువులో అంతరాయం వంటి అంశాలను వివరించారు. అలాగే సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం యువతపై చూపుతున్న ప్రభావాన్ని వివరించి, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అనుమానాస్పద లింకులు, అపరిచిత వ్యక్తులతో చాటింగ్ వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించి, సరైన పోషకాహారం, పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. బాలల హక్కులు, చట్టపరమైన రక్షణల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్పర్సన్ రమణారావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంక్షేమ అధికారి రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ వో చంద్రశేఖర్, సి డబ్ల్యు సి మెంబర్ ధనమ్మ, ఎంఈఓ రవి, ఎస్ ఓ ఆసియా జబీనా, ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ వి. సోమన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వప్న, హనీఫా, సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి, చైల్డ్ లైన్ వర్కర్ ఉమామహేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు ఊర్మిళాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట సాగుల పై శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు

**చింతపల్లి,ఏప్రిల్ 28,మన సాక్షి:**



సేంద్రీయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన పంటలపై రైతులు మక్కువ చూపాలని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రధాన శాస్త్రవేత్త ఆర్.సుశీల పేర్కొన్నారు.మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త ఆర్.సుశీల రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కజొన్న పంటపై రైతులు పాటించవలసిన పద్ధతులపై క్షుణంగా అవగాహన కల్పించారు. అనంతరం డా. బి.లక్ష్మి ప్రసన్న, శాస్త్రవేత్త, మాట్లాడుతూ వరి పరిశోధనా విభాగం, రాజేంద్ర నగర్, మార్కెట్లో డిమాండ్ ఉన్న రకాల ను ఎంచుకొని ముందుకు వెళ్లాలని ఆ ధాన్యపు వివరాలను తెలియచేయడంతో పాటు, సాగు నీటిని ఆదా చేసి విధి విధానాల గూర్చి వివరించారు. భావితరాలకు ఉపయోగకరమైన సేంద్రీయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం కోసం ప్రతి ఒక్క రైతు కృషి చేయాలని వివరించారు . ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఆవుల నాగేశ్వరి మల్లయ్య, , ఉప్పరపల్లి సర్పంచ్, మండే వెంకటయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ అంగిరేకుల నాగభూషణం మండల వ్యవసాయాధికారి బి.శ్రావణ కుమారి దేవరకొండ వ్యవసాయాధికారి ఎమ్ హేమలత, విస్తరణ అధికారి ప్రియాంక రైతులు గ్రామ పెద్దలు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## కల్లేడిలో ధ్వజమెత్తిన రైతన్నలు..!




- అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగిన కర్షకులు

**ఆర్మూర్,ఏప్రిల్ 28,మన సాక్షి:**

ఆలూర్ మండలం కల్లేడి గ్రామంలో అధికారుల తీరుపై రైతన్నలు ఆగ్రహంతో ఊగిపోయారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై 25 రోజులు గడుస్తున్నా కేవలం 20 శాతం శాతం మాత్రమే వడ్ల కొనుగోలు జరగడంపై రైతులు గ్రామ పంచాయతీ ఆవరణలో భారీ ఆందోళన చేపట్టారు. ఓ పక్క వానదేవుడు కురుస్తున్న వర్షాలతో నష్టం కలిగిస్తుంటే, మరోపక్క అధికారుల నిర్లక్ష్యం తమను నిలువునా ముంచుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 6000 ధాన్యం బస్తాలను కాటా వేసి సిద్ధంగా ఉంచినప్పటికీ, వాటిని కల్లాల నుండి తరలించేందుకు లారీలు రాకపోవడంతో రైతులు అధికారులను నిలదీశారు. వరి కోసి కల్లాలలో ఎండబెట్టడం వల్ల ధాన్యం పేలాలుగా మారుతోందని, తూకంలో తాము తీవ్రంగా నష్టపోతున్నామని మండిపడ్డారు. గ్రామంలో అధిక సాగు ఉన్నప్పటికీ దానికి సరిపడా హమాలీలు, లారీలు లేకపోవడం అధికారుల వైఫల్యమేనని ధ్వజమెత్తారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మండల తహశీల్దార్ రమేష్, మాక్లూర్ ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. ఇప్పటికైనా అగ్రికల్చర్ ఇన్చార్జ్, అలాగే సెక్రటరీ రతన్ తమ నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కాటా వేసిన బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని రైతులు డిమాండ్ చేశారు.

## యూపీ మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్‌కు ఘన స్వాగతం

**ఆమనగల్లు,ఏప్రిల్ 28,మన సాక్షి:**



ఉత్తర్ ప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆయనకు ఘన స్వాగతం పలికారు.తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ బలోపేతం సంస్థాగత విస్తరణ కార్యకర్తల సమన్వయంపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం అంగడి బజార్‌లోని హనుమాన్ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తల్లోజు గీత,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ,మున్సిపల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కేకే శ్రీనివాస్,లు, ఉన్నారు.

## జర్నలిస్టుల పై దాడులు ప్రజా స్వామ్యానికి ముప్పు

**మదనపల్లి, ఏప్రిల్ 28, మన సాక్షి :**



రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన చిత్తూరు జిల్లా వి.కోట ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత పాశవికమని కురబలకోట మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సాక్షి విలేకరి సిద్ధల కోదండ రామిరెడ్డి,అధ్యక్షులు రెడ్డి శేఖర్, ఆంధ్రజ్యోతి విలేకరి హమీదుల్లా,కార్యదర్సి శ్రీనివాసులు, జబీవుల్లా, బి. రామమూర్తి, శెట్టి భానుప్రకాష్ విమర్శించారు. ఈ దుస్సంఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ హంతకుడు రౌడీ షీటర్ తమీమ్ అతని అనుచరుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దారు ధనుంజయులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులను హత్య చేయడం పిరికిపందల చర్యయన్నారు. హత్యకు కారణాలు ఏవైనా కావచ్చు కాని ప్రాణాలు తీయడం రాక్షసత్వమన్నారు. సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవాల్సిందిపోయి. హత్యలకు పాల్పడడం క్షమించరానిదన్నారు.జర్నలిస్టులపై దాడులకు దాడులకు దిగడం హత్య చేయడం ప్రజా స్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తుందన్నారు. పోలీసులు నిందితులపై ఎలాంటి కనికరం చూపకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రత్యేక చట్టాలు. తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## చైల్డ్ సేఫ్టీ అవగాహన సదస్సు

**ఆమనగల్లు,ఏప్రిల్ 28,మన సాక్షి:**



ఆమనగల్లు మున్సిపాలిటీలో మంగళ వారం నిర్వహించిన చైల్డ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి టీనేజ్ వరకు పిల్లల భద్రతను పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లి దండ్రులు సమాజంపై ఉందన్నారు.ముఖ్యంగా టీనేజీలో గర్భధారణ ప్రేమ వ్యవహారాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఇలాంటి కార్యక్రమాలు సామాజిక చైతన్యానికి తోడ్పడతాయని భవిష్యత్తులో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, సీడీపీఓ శాంతి రేఖ,వైద్య అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మహిళా పెట్రోల్ బంక్ నిర్వహణ భేష్..!



- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28 మనసాక్షి :-**

నారాయణ పేట జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళా పెట్రోల్ బంక్ కు రాష్ట్రంలో మంచి పేరు ఉందని,బంక్ లాభాల బాటలో నడుస్తుందని, ఐ అండ్ పీ ఆర్ కమిషనర్ గా తాను మహిళా పెట్రోల్ బంక్ నిర్వ హణ గురించి పలు పత్రిక లలో పాజిటివ్ కథనాలను ప్రచురింప చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ సి ఎచ్.ప్రియాంక గుర్తు చేశారు. ఇప్పుడు తానే నారాయణ పేట జిల్లా కలెక్టర్ గా వచ్చానని, జిల్లాలో కొత్త కొత్త ఆలోచనలతో పెట్రోల్ బంక్ లా మరిన్ని కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడదామని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు సమావేశంలో గత నెల నిర్వహించిన సమావేశం పై సమీక్ష, ఎస్.హెచ్ జీ ల పనితీరు, జిల్లా సమాఖ్య, పెట్రోల్ బంక్ లావాదేవీలు, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి తదితర అంశాల గురించి చర్చించారు. సమావేశంలో డీ ఆర్డీ వో మొగులప్ప, సేర్ఫ్ పి.ఎం. బాలస్వామి, డి పి ఎం గోవింద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు అరుంధతి, సుజాత, కోశాధికారి అంజ మ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



# లుక్ టెస్ట్ పూర్తయ్యింది

చిరు –బాబీ కాంబినేషన్‌లో మూవీ అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని..త్వరలోనే షూటింగ్ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి – బాబీ కాంబినేషన్‌లో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తో పాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.




## మా ఇంటి బంగారం
# ప్రమోషన్స్



ఇంకా మొదలు పెట్టని నటి సమంత

ఈ మధ్య కాలంలో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టంగా మారింది. ఒకప్పుడు స్టార్ హీరో, స్టార్ హీరోయిన్ సినిమా వస్తోంది అంటే చాలు.. అది ఎలా ఉన్నా కూడా ఫ్యాన్స్ హిట్ చేసేవారు. కానీ, ఇప్పటి జనరేషన్ అలా కాదు. ఎంత పెద్ద స్టార్ అయినా సరే కంటెంట్ ఉంటేనే హిట్ చేస్తున్నారు. కంటెంట్ తో పాటు ప్రమోషన్స్ ని కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు. అందుకే ఈ మధ్య స్టార్ హీరోలు సైతం సరికొత్తగా ప్రచారాలు చేస్తూ తమ సినిమాను ప్రజల్లోకి తీసుకెళు _న్నారు. అయితే తాజాగా స్టార్ హీరోయిన్ సమంత మాత్రం తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్ళలేకపోయారు అని టాక్ నడుస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటిస్తోన్న తాజా చిత్రం మా ఇంటి బంగారం. నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని సామ్ భర్త రాజ్ నిడిమోరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మే 15 న ఈ చిత్రం రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిలీజ్ ఇంకా పట్టుమని 15 రోజులు కూడా లేదు.. కానీ, ఇప్పటివరకు ఈ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టలేదు. ఒకప్పుడు సామ్ సినిమా రిలీజ్ అంటే ఆ బజ్ వేరే లెవెల్ లో ఉండేది. కానీ, ఇప్పుడు అలా లేదు. రాజ్ నిడిమోరుతో పెళ్ళి తరువాత సామ్ ఒకపక్క నిర్మాతగా.. ఇంకోపక్క హీరోయిన్ గా చేస్తున్న సినిమా మా ఇంటి బంగారం. ఓ బేబీ లాంటి హిట్ తరువాత సామ్– నందినిరెడ్డి కాంబోలోవస్తోన్న చిత్రం కావడంతో ఓ రేంజ్ లో బజ్ ఉంటుంది అనుకున్నారు. అయితే సామ్ మాత్రం ప్రమోషన్స్ చేయడంలో విఫలమయ్యారు అని చెప్పొచ్చు. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి ఒక్క ప్రమోషన్ ఇంటర్వ్యూ తప్ప ఇంకేమి రాలేదు. వెన్నెల కిషోర్ – సామ్ ఇంటర్వ్యూ రిలీజ్ అయినా కూడా అదేమీ అంతగా ఆసక్తి రేకెత్తించలేదు అని టాక్. అందుకనే ప్రేక్షకులు సైతం మా ఇంటి బంగారం సినిమాను పట్టించుకోవడం లేదని అంటున్నారు. మరి ఇప్పటికైనా సామ్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించకపోతే సినిమాపై ఆశలు వదులుకోవాల్సిందే అని పలువురు చెప్పుకొస్తున్నారు.

# వరుస సినిమాలతో బాలయ్య బిజీ
## కొరటాల శివతో తదుపరి మూవీ అంటూ ప్రచారం



నందమూరి బాలకృష్ణ మాత్రం తన రూటే సెపరేటు అంటూ పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 66 సంవత్సరాలు. అయినా ఓ వైపు నటునిగా బిజీగా ఉన్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. అలాగే తన తల్లి పేరిట నెలకొన్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంత బిజీగా ఉన్నా ఈ సారి సినిమాల సంఖ్య పెంచాలని యోచిస్తున్నారు బాలయ్య. అందుకు తగ్గట్టుగానే పలువురు దర్శకులు, నిర్మాతలు ఆయనతో సినిమాలు తీయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ సినిమా అయిన తరువాత మరో చిత్రాన్ని లైన్ లో పెడతారు ఎవరైనా. అయితే బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తున్నారు.ఆ సినిమా ఓ వైపు షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే మరో చిత్రాన్ని లైన్ లో పెట్టనున్నారట బాలయ్య. ఈ మధ్యే బాలకృష్ణకు డైరెక్టర్ కొరటాల శివ ఓ సబ్జెక్ట్ వినిపించారు. ఆ స్జబెక్ట్ బాలయ్యకు ఎంతగానో నచ్చిందని, త్వరలోనే షూటింగ్ మొదలు కానుందనీ సమాచారం. ప్రస్తుతం బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని రూపొందించే చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేసే ప్రయత్నంలో ఉన్నారు. వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. ఇక బాలయ్యతో కొరటాల శివ రూపొందించే చిత్రానికి సాహు గారపాటి, మిక్కిలినేని సుధాకర్ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. సమాంతరంగా ఈ రెండు చిత్రాల షూటింగ్ జరపనున్నారు. వేసవి పూర్తి కాగానే ఈ రెండు చిత్రాల కోసం డేట్స్ కేటాయించారు బాలకృష్ణ. రెండు సినిమాల్లో ఒకటి సంక్రాంతికి వస్తే, మరోటి ఎప్పుడు వస్తుందనే అనుమానం కలుగక మానదు. రెండు సినిమాలు వచ్చే సంవత్సరమే వెలుగు చూస్తాయని వినిపిస్తోంది. అయితే ఈ యేడాది బాలయ్య సినిమా లేనట్టేనా అని అభిమానులు నిరాశ చెందుతున్నారు.

# మైఖేల్ మూవీ వసూళ్ల సునామీ



దివంగత పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్టాత్మక బయోపిక్ 'మైఖేల్' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రికార్డులను తిరగరాస్తూ అంతర్జాతీయ స్థాయిలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ.2000 కోట్లు మిలియన్ల మార్కుకు చేరువలో ఉండగా, భారత మార్కెట్‌లోనూ మైఖేల్ జాక్సన్‌కు ఉన్న తిరుగులేని క్రేజ్‌ను చాటుతూ రూ.20 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. కింగ్ ఆఫ్ పాప్ మ్యూజిక్, ఐకానిక్ డ్యాన్స్ మూమెంట్స్ మరియు ఆయన జీవితంలోని లోతైన సంఘర్షణలను దర్శకుడు ఆంటోనీ ఫుక్వా వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంతో అంతర్జాతీయ ప్రేక్షకులతో పాటు భారతీయ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ పాత్రలో ఒదిగిపోయిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆయన బాడీ లాంగ్వేజ్ మరియు డ్యాన్స్ విన్యాసాలు చూస్తుంటే సాక్షాత్తు మైఖేల్ జాక్సనే మళ్లీ తిరిగి వచ్చారా అన్నట్లుగా ఉందని విమర్శకులు సైతం కొనియాడుతున్నారు.

# పండుగాడి జర్నీకి 20 ఏళ్లు

## పోకిరీ విడుదలై సరిగ్గా రెండు దశాబ్దాలు




తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించిన 'పోకిరి' చిత్రం సరిగ్గా 20 వసంతాలను పూర్తి చేసుకుంది. సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం ఇదే రోజున 2006 ఏప్రిల్ 28న విడుదలైన ఈ సినిమా, అప్పటి వరకు ఉన్న తెలుగు సినిమా బాక్సాఫీస్ లెక్కలను పూర్తిగా మార్చివేసింది. ఈ చిత్రం సూపర్ స్టార్ మహేష్ బాబును మాస్ ప్రేక్షకులకు అత్యంత చేరువ చేయడమే కాకుండా, ఆయనను తిరుగులేని పవర్‌హౌస్‌గా నిలబెట్టింది. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మార్క్ మేకింగ్, పదునైన సంభాషణలు మరియు మహేష్ బాబు అల్ట్రా మోడ్రన్ లుక్ కలిసి వెండితెరపై ఒక మ్యాజిక్ చేశాయి. దాదాపు రూ.12 కోట్ల పరిమిత బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, ఏకంగా రూ.66 కోట్లకు పైగా వసూళ్లను సాధించి అప్పట్లో 'ఇండస్ట్రీ హిట్'గా రికార్డు సృష్టించింది. కేవలం వసూళ్ల పరంగానే కాకుండా, సాంకేతికంగానూ ఈ చిత్రం సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ముఖ్యంగా మణిశర్మ అందించిన అద్భుతమైన సంగీతం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రతి థియేటర్లో వైబ్రేషన్స్ పుట్టించాయి. హీరోయిన్ ఇలియానాకు ఈ సినిమా ఓవర్ నైట్ స్టార్‌డమ్ తీసుకురాగా, విలన్‌గా ప్రకాష్ రాజ్ నటన సినిమాకు ప్రాణం పోసింది. సినిమా ప్రథమార్థం అంతా పండుగాడు అనే ఒక సాధారణ లోకల్ రౌడీగా కనిపించిన మహేష్ బాబు, క్లైమాక్స్ వచ్చేసరికి కృష్ణ మనోహర్ అనే అండర్ కవర్ ఐపీఎస్ ఆఫీసర్ అని రివీల్ అయ్యే సీన్ ప్రేక్షకులకు ఊహించని థ్రిల్ ఇచ్చింది. ఈ ఒక్క ట్విస్ట్ అప్పట్లో థియేటర్లలో సంచలనం సృష్టించడమే కాకుండా, సినిమాను మళ్ళీ మళ్ళీ చూసేలా ప్రేక్షకులను ప్రోత్సహించింది. 'ఎవడు కొడితే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో వాడే పండుగాడు', 'ఒకసారి కమిట్ అయితే నా మాట నేనే వినను' వంటి డైలాగులు నేటికీ తెలుగు ప్రేక్షకుల నాలుకలపై నానుతూనే ఉన్నాయి. ఈ సినిమా క్రేజ్ కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాకుండా, తమిళంలో విజయ్ హీరోగా, హిందీలో సల్మాన్ ఖాన్ హీరోగా, కన్నడలో దర్శన్ హీరోగా రీమేక్ అయ్యి అక్కడ కూడా ఘనవిజయాలను అందుకుంది. 'పోకిరి' 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహేష్ బాబు అభిమానులు సోషల్ మీడియాలో భారీ ఎత్తున వేడుకలు జరుపుకుంటున్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.